నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 17, నవంబర్ 2023 | 8 పేజీలు



## ముగిసిన మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్

కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆధ్వర్యంలో పూర్తయిన కేటాయింపులు



5లో...

# పార్టీల హోరా.. హోరీ

- నామినేషన్ ఉపసంహరణతో ఊపందుకున్న ప్రచారం
- పోటీలో 276మంది అభ్యర్థులు
- అధికంగా మునుగోడులో 39మంది పోటీ
- పోటీలో హేమాహేమీలు

ప్రభాతవార్త సూర్యాపేట: నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. ఈసారి పలు పార్టీల అభ్యర్థుల ప్రకటనలో జాప్యం జరగడం, ఆ తరువాత నామినేషన్ ఉపసంహరణలో కూడా బుజ్జగింపుల పర్వం కొనసాగడం జరిగింది. ఎట్టకేలకు పలువురు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలల్లో 276మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. గురువారం నుండి వారు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. అత్యధికంగా మునుగోడు నియోజకవర్గంలో 39మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, తక్కువగా దేవరకొండ నియోజకవర్గంలో 13మంది అభ్యర్థులు మాత్రమే పోటీలో నిలిచారు.

వివరాలు 2 లో..





## వ్యూహం మార్చిన అభ్యర్థులు

- క్షణం తీరికలేని రైతులు, కూలీలు
- ప్రచార వేళలు మార్చుకున్న నాయకులు

బీబీనగర్, నవంబర్ 16 ప్రభాతవార్త : ప్రస్తుతం వరి కోతలు ప్రారంభం కావడంతో రైతులు, రైతు కూలీలు క్షణం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమయ్యారు. కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభిస్తుండటంతో ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోస్తున్నారు. మరోవైపు శాసన సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. దీంతో ఆయా పార్టీలు ప్రచారాలపై దృష్టి సారించాయి. ఇప్పటికే అధికార పార్టీ నేతలు రోడ్ షోలు, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. అయితే రైతులు వరి కోలతు చేపట్టడంతో వారితో పాటు రైతు కూలీలు పొలాల్లోనే ఉంటున్నారు.

2వ పేజీలో...








## నకిలీ మిరప విత్తనాలతో రైతులకు కుచ్చుటోపి

- 1600 ఎకరాల్లో 3వేల మంది రైతుల సాగు
- 100 రోజులైనా కాపుకు రాని మిరప విత్తనాలు
- కంపెనీ సిబ్బందిని నిర్బంధించి రైతుల ధర్నా

2లో...

## భాస్కర్‌రావు అనుచరుల ఇండ్లల్లో ఐటి సోదాలు

- పలు రైస్‌మిల్లుల్లో ఐటి అధికారుల హల్‌చల్..రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగుతున్న ఐటి సోదాలు
- రైస్‌మిల్లులను వదలని ఐటి అధికారులు..
- ఐటి సోదాలతో నాకేమి సంబంధం లేదు: ఎమ్మెల్యే భాస్కర్‌రావు



2లో...

# పార్టీల హోరా హోరీ..

మొదటి పేజీ తరువాయి

ఈ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలువురు హేమాహేమీలు పోటీ చేస్తున్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నల్లబోతు భాస్కర్‌రావు మరికొందరూ ఎన్నికల బరిలో నిలిచారు. కోదాడ నియోజకవర్గంలో 34మంది అభ్యర్థులు, హుజూర్‌నగర్‌లో 24మంది, తుంగతుర్తిలో 14మంది, ఆలేరులో 21మంది, భువనగిరిలో 19మంది, సూర్యాపేటలో 20మంది, నాగార్జునసాగర్‌లో 15మంది, మిర్యాలగూడలో 23మంది, దేవరకొండలో 13మంది, మునుగోడులో 39మంది, నకిరేకల్‌లో 23మంది, నల్లగొండలో 31మంది మొత్తంగా 276మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. అత్యధికంగా మునుగోడు నియోజకవర్గంలో, తక్కువగా దేవరకొండ నియోజకవర్గంలో నామినేషన్లు దాఖలైయ్యాయి. పోటీచేసే అభ్యర్థుల సంఖ్య పెరగడంతో ఈవిఎంలలోని బ్యాలెట్ యూనిట్ల సంఖ్యను పెంచాల్సి వస్తుంది. ఈవిఎంలలో ఒక్క బ్యాలెట్ యూనిట్‌లో 15మంది అభ్యర్థుల పేర్లు, ఒక నోటా కలిపి 16మంది అభ్యర్థుల వరకు ఉంటాయి. ఒక్కొక్క నియోజకవర్గంలో పోటీచేసే అభ్యర్థుల సంఖ్య 16 దాటితే రెండవ బ్యాలెట్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలి. 16 నుంచి 32వరకు రెండవది, 32 నుంచి 48వరకు మూడవ బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఎక్కువ నియోజకవర్గాల్లో 15మంది అభ్యర్థులకు మించి పోటీ చేస్తున్నారు. దీంతో బ్యాలెట్ యూనిట్లను పెంచక తప్పడం లేదు. ప్రచార రథాలతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి పటేల్ రమేష్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎట్టకేలకు బుధవారం ఏఐసిసి నాయకులు ఆయన బుజ్జగించి నామినేషన్ ఉపసంహరింప చేశారు. ఎంపి టిక్కెట్ ఇస్తామని హామీ ఇవ్వడంతో పటేల్ రమేష్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరించకున్నారు. కాంగ్రెస్ బుజ్జగింపుల కమిటీ సభ్యులు కూడా చొరవ తీసుకోవడంతో పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు తమ నామినేషన్లను ఉపసంహరించకున్నారు. దీంతో పోటీలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులకు సమస్యలు తొలిగాయి. ఏది ఏమైనప్పటికి ఇకా ప్రచారం ఊపందుకోనుంది. పోలీస్‌శాఖ అధికారులు, ఎన్నికల అధికారులు గట్టి నిఘా ఉంచారు. చెక్‌పోస్టుల వద్ద ఎప్పటికప్పుడూ తనిఖీలు నిర్వహిస్తూ భారీ మొత్తంలో నగదు, బంగారం, తదితర వస్తువులను స్వాధీనం చేసుకుని సీజ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ప్రచారాలు ఊపందుకోవడంతో నిఘా మరింత పెంచి, తనిఖీలు ముమ్మరం చేశారు.

# వ్యూహం మార్చిన అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి

దీంతో మధ్యాహ్నం సమయం గ్రామాల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వచ్చే రాజకీయ నాయకులు తమ ప్రచారాన్ని ఉదయం 7 గంటలకే ప్రారంభించి 11 గంటల వరకు కొనసాగిస్తున్నారు. మళ్లీ రైతులు పొలం పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకునే సమయంలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారాలు కొనసాగిస్తుండటం విశేషం.

**పొలం పనుల ప్రభావం ..**

జుగ్రామాల్లో తమ నాయకుడి ప్రచారం ఉంటే ప్రజలు గ్రామాల్లో ఉండేలా ఆయా పార్టీల కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పనులకు వెళ్లే వారికి కూలీ ఇస్తున్నట్లు సమాచారం. పొలం పనులు పరోక్షంగా ఎన్నికల ప్రచారంపై ప్రభావం చూపుతుందని స్థానికులు చెబుతున్నారు. ఎంతో ఖర్చు పెట్టుకుని గ్రామాల్లోకి వెళితే తాళాలు వేసిన ఇల్లే దర్శనమిస్తున్నాయని వాపోతున్నారు. గ్రామస్తులు ఉన్న సమయంలోనే ప్రచారం నిర్వహించే విధంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఏటా నవంబర్, డిసెంబర్ మాజాల్లో వరి పంట చేతికి వస్తుంది. రైతులు వరి కోతలు చేపట్టడంతో కూలీలంతా ఆ పనుల్లో బిజీగా ఉన్నారు. నియోజకవర్గంలో 4 మండలాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయి.

**ప్రచారంలో మహిళా కూలీలు..**

ఎన్నికల ప్రచారంలో ఒక్కో కూలీకి రూ.200 నుంచి రూ.500 గిట్టుబాటు అవుతుంది. పార్టీ కండువాలు, జెండాలు పట్టుకుని ప్రచారంలో తిరిగితే రోజుకు రూ.200 నుంచి రూ.300 కూలీ ఇస్తున్నారని, అదే వ్యవసాయ పనులకు వెళ్తే రూ.500లు ఇస్తారని మహిళా కూలీలు చెబుతున్నారు. ప్రస్తుతం వరి కోతలు జోరుగా సాగుతుండటంతో కూలీలకు చేతి నిండా పని దొరుకుతుంది. వరి కోతలు కోశాక ధాన్యాన్ని ఆరబెట్టడం.. మరోవైపు పంటలో కలుపు తీయడం, పరుగు మందులు కొట్టడం, నీరు పెట్టడం వంటి పనులతో కూలీలు బిజీగా ఉన్నారు.

**ప్రచార వేళల్లో మార్పు..**

గ్రామాల్లో ఉదయం పొలం పనులకు వెళ్లిన వారు సాయంత్రం 5 గంటలకు గానీ ఇళ్లకు రారు. దీంతో మధ్యాహ్నం పల్లెల్లో ఎవ్వరూ పనిపించని పరిస్థితి నెలకొంది. చేసేదేమి లేక నాయకులు సాయంత్రం ప్రచారాలు చేసేలా ప్రచార వేళలు మార్చుకున్నారు. ప్రచారం ముందు రోజు కూలీలకు వెళ్లే మహిళలకు కూలీ ఇవ్వడంతో పాటు భోజనం, ఉదయం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. పురుషులకు కూలీతో పాటు వారి అవసరాలు తీరుస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

# భాస్కర్‌రావు అనుచరుల ఇండ్లల్లో ఐటి సోదాలు





మిర్యాలగూడ, నవంబర్ 16 ప్రభాతవార్త

మిర్యాలగూడ బారాస అభ్యర్థి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు టార్గెట్ చేస్తూ పలు చోట్ల అదాయపన్నుశాఖ అధికారులు గురువారం తెల్లవారుజాము నుండి సోదాలు చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో క్షణం తీరికలేని అధికార బిఆర్‌ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావును టార్గెట్ చేస్తూ అయన ప్రధాన అనుచరుల ఇండ్లల్లో సోదాలు చేపట్టారు. 40 ఐటి బృందాలు ఏకకాలంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రధాన అనుచరుడు, ప్రముఖ వ్యాపారవేత్త వింజం శ్రీధర్‌ని టార్గెట్ చేస్తూ అయన నివాసం ఉండే పట్టణంలోని వైదేవికాలనీలోని అయన ఇంట్లో సోదాలు చేపట్టారు. అదే విధంగా అయన వ్యాపార భాగస్వామిగా ఉన్న త్రిపురారం మండలంలోని శ్రీవెంకటసాయి సాల్వెంట్ అయిల్‌మిల్లులో సైతం సోదాలు చేపట్టారు.విశ్వసనీయ సమాచారం మేరకు నిడమనూరు, హైద్రాబాద్, మిర్యాలగూడల్లో ఐటి సోదాలు గోప్యంగా జరగడంతో అధికార పార్టీలో గుబులు మొదలైనట్లు విమర్శలు వినవస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రధాన అనుచరులైన వైదేవికాలనీలో నివాసముంటున్న యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చౌగాని బిక్షంగౌడ్, రాజేంద్రపసాద్, పయిడిమర్రి నర్సింహ్మారావులతో పాటు పలువురి ఇండ్లపై, అదే విధంగా రైస్‌మిల్లర్స్ యాజమానులు బండారు కుశలయ్య, రంగా రంజిత్ ఇండ్లతో పాటు వారి యాజమాన్య భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న మహాతేజ, ఎంఆర్ఐ రైస్‌మిల్లుల్లో ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. నిడమనూరు మండలంలోని శాఖాపురంలో భాస్కర్‌రావు బంధువుల ఇండ్లల్లో సోదాలు చేపట్టారు. అదే విధంగా అనుముల మండలం పాలెం వద్ద గల వజ్రతేజ రైస్‌మిల్లు యాజమాని చిట్టిపోలు యాదగిరి రైస్‌మిల్లు, ఇంట్లో ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. ఐటి అధికారులు పలు బృందాలుగా విడిపోయి తాము నిర్ధేశించుకున్న ప్రాంతాల్లో రాత్రి పొద్దుపోయే వరకు ఐటి సోదాలు నిర్వహించారు. ఐటి అధికారులు సోదాలు చేసే సంస్థల, ఇండ్ల సమీపంలోకి ఎవరిని అనుమతించడం లేదు. స్థానిక పోలీసుల సహకారంతో వివిధ ప్రాంతాలకు చెందిన ఐటి అధికారులు అయా వ్యాపార, వాణిజ్య సంస్థల్లో నిర్వహించే దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సోదాల వివరాలు వెల్లడించేందుకు అధికారులు అందుబాటులోకి రాలేదు. మిర్యాలగూడతో పాటు పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఐటి దాడుల పట్ల ప్రజలు పలు చోట్ల చర్చించుకుంటున్నారు.



**ఐటి దాడులకు నాకేమి సంబంధం లేదు: భాస్కర్‌రావు**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఐటిదాడుల గురించి స్పందించిన బిఅర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ఐటి సోదాలతో తనకేమి సంబంధం లేదని, నాపైన ఐటి అధికారులు సోదాలు జరిపితే నేను ఎందుకు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఐటి సోదాలను తనకు అంటకడుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడో వ్యాపారస్తులపై ఐటి దాడులు చేస్తే నాకేమి సంబంధమన్నారు. నా బంధువులు, నా కుమారుల ఇండ్లలో ఎలాంటి ఐటి సోదాలు జరగలేదని, వాటిపై సామాజిక, ప్రచార మాద్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తమన్నారు. నాకు పవర్ ప్రాజెక్ట్‌లు, ఇతర వ్యాపార వాణిజ్య సంస్థలు లేవన్నారు. తనకు ఉన్నట్లు నిరూపించినట్లయితే వారికి రాసిస్తానన్నారు.

# రైతులకు కుచ్చుటోపి

చింతలపాలెం నవంబర్ 16 ప్రభాతవార్త

దేశానికి అన్నం పెట్టే రైతు అక్రమ వ్యాపారులకు ఆయుధంగా మారి మోసపోవడం పరిపాటైంది. శ్రమనే ఆయుధంగా చేసుకొని ఆరుగాలం కష్టించే ఆరైతుల పాలిట నకిలీ విత్తనాలు శాపంగా మారాయి. లక్షల



రూపాయల పెట్టుబడులతో మిర్చి పంట కోసం కొనుగోలు చేసి విత్తనాలు చల్లిన రైతులకు నకి లీ మిర్చి విత్తనాలు మరింత వేదనకు గురి చేశాయి. వివరాల్లోకి వెళితే ఉమ్మడి మేళ్లచెరువుతోపాటు చింతలపాలెం మండలంలోని రైతులు 3 వేల మంది 1600 ఎకరాల్లో యుఎస్ అగ్రి సీడ్ కంపెనీకి చెందిన ఎస్‌డబ్ల్యు, 450 రకం మిరప విత్తనాలను నాటారు. అయితే నాటిన ఈ విత్తనాలు వంద రోజులు దాటినా మిరప చెట్లు ఏపుగా పెరిగి కాయలు మాత్రం కాయలేదు. దీంతో రైతులు నకిలీ విత్తనాలుగా వాటిని తెలుసుకొని వ్యాపారులు తమకు నకిలీ విత్త నాలు అ ంటగట్టారని లబోదిబోమంటూ ఆ కంపెనీ ఉద్యోగులను నిర్బంధించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు నకిలీ విత్తనాలు అంటగట్టి న డిస్ట్రిబ్యూ ్యటర్, వ్యాపారుల మీద పిడి యాక్ట్ నమోదు చేయాలని, రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, ప్లకార్డులు ధరించి ధర్నాకు దిగా రు. వివరాల్లోకి వెళితే చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో ఓ నర్సరీకి అగ్రి సీడ్ కంపెనీకి చెందిన రెండు తెలుగు రాష్ట్రాల డిస్ట్రి ్టబ్యూటర్లు ఈ యుఎస్ అగ్రి సీడ్, ఎస్‌డబ్ల్యు, 450 మిరప విత ్తనాల శాంపిల్స్‌ను తీసుకురాగా విషయం తెలుసుకున్న రైతులు గురువారం వారిని నిర్బంధించి నకిలీ విత్తనాల వ్యవహారంపై నిలదీశారు. సదరు కంపెనీ విత్తనాల సేద్యం చేయడం ద్వారా మిర్చి పంట చేతికి రాకపోగా లక్షల రూపాయల నష్టంతో పాటు తాము ఇంతకాలం చేసిన శ్రమ వృధా అయిందని వందలాది మంది రైతులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు అమ్మిన కంపెనీ యాజమాన్యం, డిస్ట్రిబ్యూటర్లపై చర్యలు తీసుకొని మోసపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు దొండపాడు రహదారిపై మూకుమ్మడిగా నిరసనకు దిగారు.

**కొనసాగుతున్న ఉద్రిక్తత...**

యుఎస్ అగ్రి సీడ్, ఎస్‌డబ్ల్యు 450ల కంపెనీ మిరప విత్తనాల విషయంలో ధర్నాకు దిగిన రైతులు ఆ కంపెనీ ప్రతినిధులను, డిస్ట్రిబ్యూటర ్లను నిర్బంధించి న్యాయం జరిగే వరకు వారిని విడిచిపెట్టమంటూ నిరసన కొనసాగించారు. ఈ విషయంలో పోలీసులు స ్పందించి కంపెనీ ప్రతినిధులు రైతులతో మాట్లాడించే ప్రయత్నం చేసినా రైతులు ససేమిరా అంటూ ఆందోళన కొనసాగించడం జరిగింది. సదరు కంపెనీ ప్రతినిధులకు రాజకీయ అండదండలు ఉండటంతో కేసును నీరుగార్చే ప్రయత ్నం చేస్తారని రైతులు ఆరోపిస్తూ వెంటనే వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కొనసాగించారు.



